క్లుప్తంగా

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్



మంగపేట: మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు శిద్ధంశెట్టి శ్రీనివాస్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే సీతక్క, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



భూపాలపల్లి రూరల్: తనకు ఓటు వేసి ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లోని కారల్ మార్క్స్ కాలనీ, కుందూరుపల్లి, బీసీ కాలనీ, మహబూబ్‌పల్లి, పుల్లూరి రామయ్యపల్లి గండ్రపల్లి, గాంధీనగర్‌లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణరావు మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ ప్రకటించిన ఆరుగ్యారంటీ పథకాలు తప్పక అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్‌రెడ్డి, 16 వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, అర్బన్ అధ్యక్షుడు దేవన్, టీపీసీ సభ్యుడు చల్లూరి మధు, యూత్ అధ్యక్షుడు పిప్పాల రాజేందర్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

మున్నూరు కాపుల ఆత్మగౌరవం కాపాడుతా..



మహదేవపూర్: మున్నూరు కాపుల ఆత్మగౌరవం కాపాడుతా అని, తనను మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు అన్నారు. మండల కేంద్రంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్నూరు కాపులు ముందుకు వచ్చి మద్దతు తెలపడం చాలా సంతోషం అన్నారు. నియోజకవర్గంలోని బీసీలు ఏకతాటిపైకి వచ్చి మద్దతు తెలుపాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీసీ దళిత మైనారిటీల సంక్షేమానికి పాటుపడు తానని తెలిపారు. అనంతరం పుట్ట మధును మున్నూరు కాపు సంఘం నాయకులు సన్మానించారు. సర్పంచ్ శ్రీపతిబాపు, బాలయ్య, పోత వెంకటస్వామి, మున్నూరు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

గొడవలకు పాల్పడితే కేసులు

కాటారం: ఎన్నికల సందర్భంగా గొడవలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్సై అభినవ్ హెచ్చరించారు. గత ఎన్నికల్లో గొడవలకు బాధ్యులైన వారిని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి శుక్రవారం కౌన్సిలింగ్ చేశారు. అనంతరం తహసీల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్ చేశారు.

తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొర్నెబెల్లి వీరేశం మృతి



వీరేశం(ఫైల్)

ఎస్ఎస్‌తాడ్వాయి: మండల కేంద్రం సమీపంలోని కామారం గ్రామపంచాయతీకి చెందిన కొర్నెబెల్లి వీరేశం గురువారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కామారం గ్రామానికి చెందిన కొర్నెబెల్లి వీరేశానికి ఛాతిలో నొప్పి రావడంతో తాడ్వాయిలోని ప్రభుత్వం ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. తుడుందెబ్బ సంఘం ఆవిర్భావం నుంచి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఆరు సార్లు పని చేశారు. ఆయన మృతి పట్ల తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ నాయకత్వం ప్రగఢా సంతాపం తెలిపారు. శుక్రవారం కామారంలో జరిగిన అంతిమ యాత్రకు తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు, వివిధ పార్టీల నాయకులు హాజరై నివాళులర్పించారు. తుడుందెబ్బ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పోచయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మైపతి అరుణ్ కుమార్,ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గణేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెం లచు పటేల్, తుడుందెబ్బ నేత, స్థానిక సర్పంచ్ ఇర్ప సునీల్ హాజరై మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజలను మభ్యపెడుతున్న బీఆర్ఎస్



మంగపేట: మాట్లాడుతున్న సోమయ్య



ములుగు: మాట్లాడుతున్న చాంద్‌పాషా



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న దేవేందర్

మంగపేట: బీఆర్ఎస్ పార్టీ మోసపూరిత హామీలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతుందని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య ఆరోపించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పథకాలను ఎలక్షన్ కోడ్‌కు సంబంధం లేకుండా నవంబర్ 02 వరకు అమలు చేయాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయరాంరెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శిద్ధశెట్టి శ్రీనివాస్, అధికార ప్రతినిధి యానయ్య, సెక్రటరీ తూడి భగవాన్‌రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ, మండల, జిల్లా నాయకులు కోడెల నరేష్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండవ రామకృష్ణ, గాదె సమ్మయ్య, చాద మల్లయ్య, తాలూకా సంపత్, చంటి పాల్గొన్నారు.

ములుగు: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ఎన్నికల సమయంలో వాడుకునే ప్రయత్నం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా అన్నారు. ఈ మేరకు శుక్రవారం క్యాంపు కార్యాలయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ గురించి మాట్లాడే అర్హత ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి గాని, సతీష్‌రెడ్డికి లేదని అన్నారు. ఎన్నికలు రాగానే పథకాలను విడుదల చేస్తూ ఓట్ల రాజకీయాలు సరికావని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, కంబాల రవి, భగవాన్ రెడ్డి, బండి శ్రీను, శ్యాం, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, తిరుపతి, భిక్షపతి, మొగిలి పాల్గొన్నారు.

ఎస్ఎస్ తాడ్వాయి: ఎన్నికల సమయం నాటికి హడావుడిగా ఓట్ల లబ్ధి కోసం దళిత బంధు విషయాన్ని ముందుకు తీసుకువచ్చారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందుగానే దళితబంధు లబ్ధిదారులకు అమలు చేయాల్సి ఉండగా, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత దళిత బంధును కాంగ్రెస్ ఆపే ప్రయత్నం చేస్తుందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం తగదన్నారు. రైతు బంధు డబ్బులు అక్టోబర్ నెలలో జమ చేసిన ప్రభుత్వం ఈసారి ముందుగా ఎందుకు రైతుల ఖాతాల్లో జమ చేయలేదన్నారు. పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజాఫర్, జిల్లా నాయకుడు ఆరెం లచ్చుపటేల్, సర్పంచ్ ఇర్ప సునిల్, నాయకులు పీరిల వెంకన్న, యానాల సిద్దిరెడ్డి, రమేష్, నారాయణ, రవీందర్, మర్రి నరేష్, జగదీష్, చిరంజీవి, మహేందర్ పాల్గొన్నారు.

గోవిందరావుపేట: కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదని మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసుపుత్ సీతారాంనాయక్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ.. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది, రైతుల భూములకు పట్టాలు పంపిణీ చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



శిక్షణ ఇస్తున్న డాక్టర్ సత్యేంద్రనాథ్

ములుగు: అసంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని డాక్టర్ సత్యేంద్రనాథ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పవన్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పీహెచ్‌సీ వైద్యులు, వెల్‌నెస్ సెంటర్ వైద్యులు, స్టాఫ్‌నర్స్‌లకు జిల్లాకేంద్రంలో ప్రొజెక్టర్ ద్వారా డబ్ల్యూహెచ్‌ఓ తరఫున శిక్షణ ఇచ్చారు. వచ్చే నెల 01 నుంచి మూడవ విడత అసంక్రమిత వ్యాధులపై 30 సంవత్సరాలు పై సర్వే బడిన వారికి రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాలకు రోగ నిర్ధారణ పరిక్షలు, చికిత దుపాయాలు కల్పించాలని అవసరమైన వారికి సమయానుకూలంగా మందులు అందించాలని డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్య సూచించారు. డాక్టర్ సత్యేంద్రనాథ్ మాట్లాడుతూ పరీక్షల అనంతరం వారి వివరాలను ఎన్సీడీ పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నారు. అసంతక్రమిత వ్యాధులపై ప్రజలకు ఎప్పటికి అప్పుడు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి తిరుపతయ్య, ఎన్సీడీ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, డీడీఎం ప్రవీణ్, ఎస్టీఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సర్వీస్ కొనసాగించాలి



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

ములుగు రూరల్: ములుగు–అంకన్నగూడెం బస్సు సర్వీస్‌ను గతంలో మాదిరిగా కొనసాగించాలని సీపీఎం ఏజెన్సీ ఏరియా నాయకుడు గుండబోయిన రవిగౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాయినిగూడెం బస్టాండ్ సెంటర్‌లో గ్రామస్తులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంకన్నగూడెం బస్సు సర్వీస్‌ను ములుగు మండలం బరిగాలనిపల్లి, బండారుపల్లి మోడల్ పాఠశాలకు నడపడం వల్ల ఏజెన్సీ గ్రామల ప్రజలు సమయానికి బస్సు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దీంతో రాయినిగూడెం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉద్యోగులు సమయానికి చేరుకోవడం లేదని అన్నారు. ఏజెన్సీ గ్రామాల నుంచి ములుగుకు వచ్చే విద్యార్థులు ఆర్టీసీ సర్వీస్ సమయానికి లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారని అన్నారు. ఆర్టీసీ అధికారులు స్పందించి పాత పద్ధతిలో బస్సు సర్వీస్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండమీది వెంకటేశ్వర్లు, దేవేందర్‌రావు, నవీన్, స్వామి, సమ్మయ్య, పాపయ్య, తిరుపతి, సాంబయ్య, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గోవిందరావుపేట: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని బీఎస్పీ రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని పస్రాలో సీఐ శంకర్ ఆధ్వర్యంలో సివిల్ పోలీస్‌లతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ హాజరై మట్లాడారు. ఎన్నికల నిబంధనలను అందరు పాటించాలన్నారు. ఓటు హక్కును స్వేచ్ఛయుతంగా శాంతియుత వాతావరణంలో వినియోగించుకోవాలని తెలిపారు. ఎటువంటి ప్రలోబాలకు లోను కావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యాక్రమంలో పస్రా ఎస్సై షేక్ మస్తాన్, తాడ్వాయి ఎస్సై ఓంకార్, సివిల్, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

'ఆరు గ్యారంటీ'లతోనే ప్రజలకు మేలు



ప్రచారం చేస్తున్న రాంబాబు

కన్నాయిగూడెం: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ జాడి రాంబాబు అన్నారు. మండలంలోని బుట్టాయిగూడెం గ్రామ పంచాయతీలో ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సునార్కని సత్యం, చలపతి, మోహన్, సునార్కని సురేందర్, చిలుక, కుమ్మరి కుమార్, సమ్మయ్య, ఆనందరీవు, జలేందర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా



వాటర్ ట్యాంకర్ వద్ద గ్రామస్తులు

వాజేడు: మండల పరిధిలోని బిజినేపల్లి గ్రామంలో ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని అందిస్తున్నారు. కొన్ని రోజులుగా గ్రామానికి తాగు నీరు అందడం లేదు. తమకు తాగు నీరు రావడం లేదని మొరుమూరు గ్రామ సర్పంచ్, సిబ్బందికి తెలిపారు. స్పందించిన వారు ట్యాంకర్ల ద్వారా తాగు నీటిని శుక్రవారం అందించారు.

రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే



మాట్లాడుతున్న చింతలపూడి భాస్కర్‌రెడ్డి

ములుగు రూరల్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎగిరేది కాషాయం జెండానేనని, రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమే అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రెండు రోజుల్లో ములుగు నియోజకవర్గ అభ్యర్థిని పార్టీ ప్రకటిస్తుందని అన్నారు. బీజేపీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని అన్నారు. ఇప్పటి వరకు ములుగు నియోజకవర్గానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అవినీతి, నిరంకుశపాలనకు ప్రజలు బుద్ధి చెపుతారని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరికొండ బలరాం, రవింద్రాచారి, దొంతిరెడ్డి రవిరెడ్డి, కొత్త సురేందర్, గట్ల శ్రీనివాస్‌రెడ్డి, జక్కుల కుమార్ పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలి

ఏటూరునాగారం: ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా ఆశ్రమ పాఠశాలల్లో సీఆర్టీ పోస్టుల అక్రమ నియామకాలపై న్యాయ విచారణ చేపట్టాలని ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మైపతి సంతోష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలో విద్య అభివృద్ధి కోసం కాళీగా ఉన్న సీఆర్టీ పోస్టులను షెడ్యూల్ నిబంధనలు, కమిషనర్ ఆదేశాల మేరకు నియమించాలన్నారు. సీనియార్టీ, మెరిట్ చూడకుండా, డెమో నిర్వహణ చేయకుండా, రాత పరీక్ష, ఇంటర్వ్యూ చేయకుండా సీఆర్‌టీలను నియమించడం వల్ల స్థానిక నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. అక్రమాలకు పాల్పడ్డ ఐటీడీఏ విద్యాశాఖ అధికారులను కోర్టు మెట్లు ఎక్కించి అవినీతిని బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివాసీలు, గిరిజనులకు అన్యాయం చేస్తున్న ఐటీడీఏ విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు మరమ్మతు చేపట్టాలని ఆందోళన



నిలిచిన వాహనాలు

వెంకటాపురం(కె): రోడ్డు సరిగా లేకపోవడంతో దుమ్ము లేస్తుందని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాని వెంటనే మరమ్మత్తులు చేయాలని కోరుతూ మండల పరిధిలోని గొల్లగూడెం శుక్రవారం గ్రామస్తులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గొల్లగూడెం గ్రామ సమీపంలో రోడ్డుపై లారీలు, వాహనాలు పెద్ద సంఖ్యలో తిరుగుతండటంతో దుమ్ము లేస్తుందన్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. దీంతో రోడ్లపై వాహనాలు నిలిచి పోయి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకోని మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.

'పార్టీ మారే ప్రసక్తే లేదు'

రేగొండ: తాము పార్టీ మారబోతున్నట్లు వస్తున్న వార్తలను రేగొండ ఎంపీపీ పున్నం లక్ష్మీరవి శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కొన్ని రోజులుగా తాము బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లోకి వెళ్తున్నట్లు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాము జీవితాంతం బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గండ్ర వెంకట రమణా రెడ్డి గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

వర్ధంతిని మమ అనిపించొద్దు



కొమురంభీం విగ్రహానికి పూలమాల వేస్తున్న పులిశె బాలకృష్ణ

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఆవరణంలో కొమురం భీం వర్ధంతి, జయంతి వేడుకలను తూతూ మంత్రంగా చేపడుతూ బిల్లు డ్రా చేసుకుంటున్నారని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులిశె బాలకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ ఆవరణలో ఉన్న కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి ఆయన విలేకరులతో మాట్లాడారు. నేడు(శనివారం) జరగబోయే వర్ధంతిని సైతం కొబ్బరికాయలు తెచ్చి కొట్టించి మమ అనిపిస్తారన్నారు. ఐటీడీఏలో పనిచేసే కొంత మంది అధికారులు తక్కువ ఖర్చులు చేసి ఎక్కువగా ఖర్చులు చేసినట్లు తప్పుడు బిల్లులు పెట్టుకుంటున్నారని బాలకృష్ణ ఆరోపించారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కొమురం భీం వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాలతో సంతోషంగా ప్రజలు

టేకుమట్ల: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, వెలిశాల, గర్మిళ్లపల్లి, రాఘవాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కంటే ప్రత్యేక తెలంగాణలో పల్లెలన్ని అభివృద్ధి పథంలో ప్రయణించేందుకు ప్రత్యేకంగా నిధులు, పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టినట్లు తెలిపారు. రైతులకు పెట్టుబడి సాయం, 24గంటల విద్యుత్, రైతు బీమా, రుణమాఫీ ప్రకటించి వ్యవసాయాన్ని పండగలా చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాల మాయ మాటలకు మోసపోవద్దని, అభివృద్ధిని గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సట్ల రవి, ఆకునూరి తిరుపతి ఉన్నారు.

నంబర్ ప్లేట్ లేని వాహనాల స్వాధీనం



వాహనాలను స్వాధీనం చేసుకుంటున్న ఎస్సై రమేష్

చిట్యాల: మండల కేంద్రంలో నంబర్ ప్లేట్ లేని ఐదు దిచక్ర వాహనాలను ఎస్సై జంగిలి రమేష్ శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వాహనాదారుడు తప్పకుండా ద్విచక్రవాహనానికి నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని అన్నారు. ఒక వేళ నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ప్రతి వాహనాదారుడు డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలని అన్నారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది లింగన్న, అస్లాం జానీ, తదితరులు ఉన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వకారణం



అభిషేక్‌ను సన్మానిస్తున్న బొల్లు దేవేందర్

ఎస్ఎస్ తాడ్వాయి: ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండి అభిషేక్ ఎంబీబీఎస్ సీటు సాధించడం గర్వకారణమని జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని ఇందిరా నగర్‌కు చెందిన బండి అభిషేక్ ఎంబీబీఎస్ సీటు సాధించగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఇర్ప సునీల్ ఆధ్వర్యంలో జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బొల్లు దేవేందర్, నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొల్లు దేవేందర్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామం నుంచి ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి బండి అభిషేక్ ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పిట్టల సారయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల మల్లేష్, నాయకులు కల్లెబోయిన రాజయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ రంగరబోయిన జగదీష్, సంఘం రాము, ద్యాగల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

రామాలయంలో ఉచిత వైద్యశిబిరం



మందులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

ఏటూరునాగారం: అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 250 మందికి పైగా బీపీ, షుగర్, ఇతర పరీక్షలు నిర్వహించారు. 30వేలు విలువ చేసే మందులను ఉచితంగా రోగులకు అందజేశారు. వైద్య శిబిరంలో డాక్టర్లు ప్రజలకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నరేందర్, అష్ఫక్, సిబ్బంది, రామాలయ చైర్మన్ మోడెం రమేష్, రామాలయం ఆలయ మాజీ చైర్మన్ పోగుల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా..



ఎన్నికల ప్రచారంలో చందుపట్ల కీర్తిరెడ్డి

టేకుమట్ల: నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎంపేడు, కుందనపల్లి, బండపల్లి, గుమ్మడవెల్లి, వెల్లంపల్లి, దుబ్యాల, మందలోరిపల్లి, రాఘవరెడ్డిపేట గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రం నిధులతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంతో పాటు, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే రాష్ట్రం అభివృద్ధిలో మరింత ముందుకు సాగుతుందని అన్నారు. ఎన్నికల వేళ మాయ మాటలు చెప్పే నాయకులకు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు ఉన్నారు.

బీజేపీ వస్తే ఉచిత విద్య, వైద్యం

రేగొండ: తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం వస్తే ఉచితంగా విద్య, వైద్యం అందిస్తామని ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాధవ్, భూపాలపల్లి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు బూత్ స్థాయిలో ప్రతి ఓటరుని కలిసి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని అన్నారు. అనంతరం మండలంలోని కనిపర్తి, కొత్తపల్లి గ్రామాల నుంచి బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు బీజేపీలో చేరగా కీర్తిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యపాల్, పాపయ్య, రామచంద్రారెడ్డి, రఘునాథరెడ్డి జిల్లా నాయకులు నిశిథర్ రెడ్డి, ప్రసాద్ రావు, అశోక్ రెడ్డి, మనోహర్, రాజు, రాకేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.